

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 55 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 25, జనవరి 2026 | పేజీలు 9 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# భట్టి జోలికొస్తే.. బజారుకీడుస్తాం !

40 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో చెక్కుచెదరని నాయకుడు

ముఖ్యమంత్రి హోదాకు 100 శాతం అర్హుడు

తెలంగాణ ఆస్తుల పరిరక్షణ దారుడు

ఆత్మగౌరవంలో అందరికన్నా గొప్పోడు

పరిజ్ఞానవంతుడు పనితనంలో మొనగాడు

చిల్లర రాజకీయాలు చేయడం తనకే మాత్రం నచ్చని నాయకుడు

ఆంధ్ర కుట్రల్ని తిప్పి కొట్టినోడే అసలైన హీరో

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడు భట్టి విక్రమార్క

టెండర్లకే గింత గింజుకుంటున్నారు పాత అవినీతిపై మాట్లాడరేంటి

సింగరేణి కాంట్రాక్టుల పద్ధతి ముమ్మాటికి పాతదే.....కొత్త దేమి కాదు

తెలంగాణలో రెచ్చిపోతున్న "ఆంధ్ర" మీడియా

అసత్య ప్రచారాలతో ప్రజా ఆగ్రహానికి గురికావద్దు : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి నిజాయితీని అవమానిస్తే సహించేది లేదని డాక్టర్ బరిగెల శివ ఘాటైన స్థాయిలో హెచ్చరించారు.ఆత్మగౌరవానికి ఆత్మీయుడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అని సంబోధిస్తూ తన చెక్కుచెదరని రాజకీయ ప్రస్థానంపై బురద చల్లడం ఏమాత్రం సరికాదన్నారు. రాజకీయాల అన్నాక విమర్శలు ప్రతి విమర్శలు సవాళ్లు ప్రతి సవాళ్లు మామూలేనని అలాంటిది 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాజకీయాలకి వన్నెతెచ్చే నాయకునిగా నిలబడ్డాడే తప్ప ఎన్నడూ తన ఆత్మగౌరవానికి తలవొంపులు తీసుకొచ్చే పనులు చేయలేదన్నారు.ముఖ్యమంత్రి పదవికి 100 శాతం అర్హతలు కలిగి ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వప్రయోజనాల కోసం ప్రయాస పడుతున్నారు తప్ప చిల్లర రాజకీయాలు చేయడం లేదన్నారు.దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో 2003 సంవత్సరంలో ,తదుపరి 2023లో వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల

- మిగతా 2లో..

## 'టీ హబ్'పై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని సీఎం ఆదేశం

ప్రభుత్వ ఆఫీసులను తరలిస్తున్నారన్న వార్తలపై స్పందించిన రేవంత్ రెడ్డి

అమెరికా పర్యటన నుంచే సీఎస్‌కు ఫోన్ చేసి సూచనలు

టీ హబ్‌లో ఇతర కార్యాలయాలు వద్దని స్పష్టం చేసిన సీఎం

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



టీ హబ్‌ను ఒక ప్రత్యేక స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని, అందులోకి ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న కొన్ని ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్‌కు మారుస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. టీ హబ్‌ను స్టార్టప్‌ల కోసం ఒక ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. దాని స్వరూపాన్ని మార్చేలా ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేసే ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. ఏ పరిస్థితుల్లోనూ టీ హబ్ ప్రాధాన్యతను తగ్గించవద్దని ఆయన స్పష్టం చేశారు.

## పశ్చిమ బెంగాల్‌లో అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

కేయూసీసీఎస్ స్పెషల్ ఆపరేషన్‌లో భారీ విజయం

రూ.9 లక్షల బంగారం స్వాధీనం

పోలీస్ టీంకు ఏసీపీ చేత నగదు రివార్డులు



2


## పీఫ్ / ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఇక 'సక్సెషన్ సర్టిఫికెట్' అవసరం లేదు.. సుప్రీంకోర్టు సంచలన తీర్పు

5

## మేడారం జాతరకు భారీ ఏర్పాట్లు

రూ.50 కోట్లతో స్నాన ఘట్టాలు

నిరంతర నీరువిద్యుత్ సరఫరా



3



## ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం పాటుపడాలి

యువ జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

వ్యవస్థ నిర్మాణంలో జర్నలిస్టుల ప్రాధాన్యత ఎంత కీలకం

వ్యక్తిగత దాడిని పెద్దగా పట్టించుకోలేము

ఆత్మవిశ్వాసంపై దెబ్బ కొడితే మాత్రం సహించేది లేదు

అసత్య ప్రచారాలకు అడ్డుకట్టలు వేయబడాలి

ప్రజాసేవ కోసం ప్రయాసపడే నాయకులపై బురద చల్లకండి

సుదీర్ఘ చర్చల్లో భాగంగా డిప్యూటీ సీఎంతో జై భీమ్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ

6

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# భట్టి జోలికొస్తే బజారుకీడుస్తాం

మొదటి పేజీ తరువాయి




కష్టసుఖాలను తెలుసుకొని ప్రజల కొరకు నిరాడంబరంగా నిలబడి ప్రజాసేవను కొనసాగించిన నాయకులలో ప్రప్రదముడని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న భట్టి రాష్ట్ర ప్రయోజనాలను రాష్ట్ర ఆస్తులను కాపాడడం తన బాధ్యతగా భుజస్కందాలపై వేసుకొని పోరాటం చేస్తున్నారన్నారు.గత కొన్ని రోజులుగా సింగరేణి మైనింగ్ విషయంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కిపోయాయని వాటిని ఆసరాగా తీసుకున్న ఏబీఎన్ (ఆంధ్రజ్యోతి) రాధాకృష్ణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై వరుస కథనాలతో సత్యదూరమైన అంశాలను ప్రస్తావిస్తూ వివరణ లేకుండా కథనాలు రాయడం తెలంగాణ రాష్ట్రంలో దుమారం రేగిందన్నారు.షెడ్యూల్ కులాలకు చెందిన అపారమైన రాజకీయ పరిజ్ఞానం కలిగిన నేతపై ఆంధ్ర మీడియా ఒక్కసారి విరుచుకుపడడం తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బ పడినట్టుగా భావించాల్సి ఉందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో అనేకమైన అంశాలు వెలుగులోకి వస్తుండగా డిప్యూటీ సీఎంపై విషపు రాతలు రాయడం ఎవరి మెప్పు కోసమో రాధాకృష్ణ పత్రికా ముఖంగా తెలంగాణ ప్రజలకు తెలియజేయాలన్నారు.తెలంగాణను దోచుకున్నోళ్లకు గులాంగిరి చేయకండి అంటూ హితవు పలికారు.ఆంధ్ర కుట్రల్ని తిప్పి కొట్టకపోతే తెలంగాణ ఆస్తులపై నిరంతర దోపిడి దాడులు జరుగుతాయని గుర్తు చేశారు.ప్రత్యక్ష రాజకీయాల్లో నిలదొక్కుకోవడమే గగనం అవుతున్న నేటి దినాల్లో 40 సంవత్సరాలుగా ఎలాంటి మచ్చ లేకుండా రాజకీయాల్లో నిలదొక్కుకోవడం ఒక భట్టికే చెల్లుబాటు అవుతుంది అన్నారు. ఎవన్ని మెప్పియడం కోసం వ్యక్తిగత ఆత్మ గౌరవాన్ని హణనం చేసే ప్రయత్నాలు చేస్తున్నారో వాటన్నిటిని తెలుగు ప్రజలు తిప్పి కొట్టాలన్నారు.రాజకీయ కక్ష సాధింపులు ఎన్ని ఉన్నా భట్టిలాంటి నిజాయితీ గలిగిన రాజకీయ నాయకుని ఆత్మవిశ్వాసం ముందు నిలబడలేవన్నారు.ఆధార రూపితమైన,నిరాధారమైన కథనాలు రాసే ముందు భట్టి విక్రమార్క స్థాయి లాంటి నాయకున్ని తప్పకుండా వివరణ అడగాల్సి ఉండేదన్నారు.కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుల వ్యక్తిత్వ స్వభావాలపై వరుసగా దాడులు జరుగుతున్నాయి అన్నారు.మేధా సంపన్నుడులాంటి భట్టివిక్రమార్కకు ,ఏబీఎన్ రాధాకృష్ణకు మధ్య కొలమానానికి సరితూగని వ్యత్యాసం ఉంటుందన్నారు.వ్యక్తిగత ప్రయోజనాల కోసం వృత్తి ధర్మాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు ఆడడం ఏ జర్నలిస్ట్ కైనా సరైనది కాదన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జర్నలిజం అడ్డం పెట్టుకొని విపరీతమైన అక్రమ ఆస్తులు సంపాదించుకున్న బడా జర్నలిస్టులు లేకపోలేదన్నారు.వ్యవస్థల నిర్మాణం కోసం ప్రభుత్వాల నిర్మాణం కోసం పనిచేద్దామన్న విశ్వాసం నేటి జర్నలిస్టులలో పూర్తిగా సన్నగిల్లుతుందన్నారు. నిజాయితీగా నిష్పక్షపాతంగా రూడీగా సమాజం కొరకు వ్యవస్థల కొరకు తెలంగాణ ఆస్తుల పరిరక్షణ కొరకు పని చేస్తున్న జర్నలిస్టులు మాత్రం దినదినానికి అణిచివేయబడుతున్నారన్నారు. భట్టి విక్రమార్క లాంటి నాయకులపై అసత్య కథనాలపై తెలంగాణ ప్రజల ఆగ్రహావేశాలకు గురి అవుతున్నారు అన్నారు. సందర్భ యోగ్యం కానీ కథనాలు రాసిన రాధాకృష్ణ అట్టి కథనాలను సవరించాల్సిందే నంటు డిమాండ్ చేశారు.తెలంగాణలో ఉంటూ ప్రభుత్వాల నుండి అనేక రకాలుగా రాయితీలు పొందుతున్న ఆంధ్ర మీడియాను తక్షణం బహిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.జర్నలిజమైన, ప్రతిపక్షమైన,ప్రజా విలువలకు అనుగుణంగా పనిచేయాలి గాని కావాలని సమస్యలను సృష్టించడం సరైనది కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిపాలన పక్కనపెట్టి వ్యక్తిగత కక్ష సాధింపులను బలపరిచే విధంగా అధికార యంత్రంగాలను ఉపయోగించుకుంటుందని తెలంగాణ ప్రజలు విమర్శిస్తున్నారన్నారు.ఏబీఎన్ రాధాకృష్ణ కథనాలలో మైనింగ్ టెండర్లు మును పెన్నడూ జరుగనట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కొత్తగా ప్రారంభించినట్టు ఆర్థిక శాఖ మంత్రిపై విరుచుకుపడడం సిగ్గుచేటు అన్నారు.ఆంధ్ర మీడియా ముసుగులో రాజకీయాలు పనికిరాని గుర్తు చేశారు.రాజకీయాల్లో వెన్నుపోటు దారుల కొమ్ము కాయడం ఇకనైనా మానుకోవాలన్నారు.తెలంగాణలో అసలు నాయకులు ఎవరో అబద్దాలకోరులెవరో ప్రజలు పసిగట్టాలన్నారు. భట్టి జోలికొస్తే బరితెగించి కొట్లాడుదామంటూ తెలుగు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లుగా గుర్తు చేశారు. 7 నుండి 10 పర్సెంట్ తో కొనసాగించాల్సిన సింగరేణి మైనింగ్ టెండర్లను 20 శాతానికి పెంచారని దానివల్ల తెలంగాణ ప్రభుత్వ ఆస్తికి నష్టం జరిగే ఆస్కారం ఉందంటూ విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్షాలు పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పేరు మీద దోచుకుంటున్న సొమ్మును ఎందుకు నిలువరించలేకపోయారని తీవ్రంగా విమర్శించారు.నేటికీ సుమారు 27 శాతం జిఎస్టితో రాష్ట్ర ప్రభుత్వాలపై ఎక్కడలేని భారం వేస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోని బిజెపి నాయకులకు బిజెపి మంత్రులకు బిజెపి ఎంపీలకు తెలంగాణ ప్రజల బాధలు ఎందుకు పట్టడం లేదన్నారు.అబద్ధపుదారుల మాటలను తెలంగాణ ప్రజలు నమ్మొద్దు అంటూ కోరారు. ఏ రాజకీయ నాయకుడైన కష్టపడి సంపాదించుకున్న వ్యక్తిగత సామ్రాజ్యాన్ని అవమానపరిస్తే ఊరుకోలేరనేది వాస్తవం అన్నారు.రాజకీయాల్లో ప్రభుత్వ తరపున నాయకులను గాని ప్రతిపక్షపు తరపున నాయకులను గాని ప్రజాసేవకు నోచుకోని ప్రజలు మాత్రమే విమర్శించే హక్కులు ఉంటాయని తెలుగు రాష్ట్రాల్లో తీవ్రంగా అన్యాయానికి గురవుతున్న ప్రజలకు మద్దతుదారులుగా నిలవాల్సిన బాధ్యత నిక్కర్పైన జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరది అన్నారు.

**అసత్య ప్రచారాలపై భట్టి క్లాస్ వివరణ..**

సింగరేణి మైనింగ్ టెండర్ల విషయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సమగ్ర విచారణకు సిద్ధమంటూ తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రతిపక్షాలకు విమర్శకులకు సవాల్ విసిరారు.పత్రికా సమావేశం నిర్వహించి విపులీకరంగా తనపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలతో కూడిన సమాధానాలను వెల్లడించారు.

**ప్రధాన అంశాల వివరాలు..**

రాధాకృష్ణ.... నువ్వు రాసింది అవాస్తవమని ఒప్పుకోలేదంటే ఇది నా వ్యక్తిత్వ హననంగా పరిగణించాల్సి వస్తుంది.కాంట్రాక్టు ఇచ్చేటప్పుడు సైట్ విజిట్ అనేది మేం పెట్టిన కొత్త నిబంధన కాదు కోలిండియా తో పాటు, ఎన్ఎండిసి,ఆయిల్ కంపెనీలు ఇతర ప్రధాన కంపెనీలలో ఇప్పటికే ఈ నిబంధన ఉంది రాధాకృష్ణ ఎవరి సంతోషం కోసం, ఎవరిని ఆనంద పరచడం కోసం రాశాడో ఆయనకే తెలియాలి హరీశ్ రావు లేఖ రాస్తే 2014 నుంచి ఇప్పటి వరకు సింగరేణిలో జరిగిన అన్ని టెండర్లు, కాంట్రాక్టుల పైన విచారణకు సిద్ధం రాష్ట్ర ముఖ్యమంత్రి రాగానే నేను స్వయంగా ఆయనను ఒప్పించి విచారణకు ఆదేశాలు ఇప్పిస్తాను 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను ఎన్నో ఉన్నత విలువలు కలిగి ఉన్న నా వ్యక్తిత్వంపై దాడి సమంజసం కాదు సింగరేణి కార్మికుల కష్టాన్ని వారి రక్తాన్ని, చెమటని స్వయంగా చూశానుసింగరేణి పై గద్దలను, రాబందులను, పెద్దలను వాలనివ్వను.తప్పుడు రాతలతో సింగరేణి సంస్థకు కార్మికులకు నష్టం కలిగించడం శోచనీయం

**సృజన్ రెడ్డి కంపెనీకి రాష్ట్ర ముఖ్యమంత్రికి సంబంధం లేదు.**

ఆ కంపెనీ యాజమాని నాటి టీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కుమార్తెనే సింగరేణి సంస్థ లో ప్రధాన కాంట్రాక్టర్లుగా ఉంటున్న ఐదుగురు టీఆర్ఎస్ కు సంబంధించిన వారే పెట్టుబడులు, కట్టు కథల విషపు రాతల రాధాకృష్ణ తనపై చేసిన ఆరోపణలు పూర్తి నిరాధారమైనవి, వాస్తవ దూరమైనవని, కనుక రాధాకృష్ణ తాను రాసినవన్నీ అవాస్తవాలు అని స్వయంగా తిరిగి రాయాలని లేనట్లయితే ఆయన రాతలు వ్యక్తిత్వ హననం జరిగినదిగా భావించాల్సి ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కమల్లు హెచ్చరించారు. శనివారం ఉదయం జ్యోతిరావు పూలే భవన్ లో ఆయన ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఇటీవల తనపైన మరియు సింగరేణి పైన వస్తున్న వార్తలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సింగరేణిలో పనిచేస్తున్న దాదాపు 42 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులు, 30 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా వస్తున్న కథనాలు తనను ఆవేదనకు గురిచేశాయన్నారు.సింగరేణిలో టెండర్లు, వాటికి సంబంధించిన టెండర్లు కానీ వాటికి సంబంధించిన ఫైళ్లు గానీ తన వద్దకు గానీ రాష్ట్ర ప్రభుత్వం వద్దకు రావని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పారదర్శకంగా సేవలు అందించేందుకు సింగరేణి కాలరీస్ సంస్థకు ఒక బోర్డు ఉందని, అందులో సీనియర్ అధికారులు ఉంటారని, వారంతా ఒక స్వయంప్రతిపత్తి (అటానమస్) తో నిర్ణయాలు తీసుకుంటారని అని పేర్కొన్నారు. అన్ని నిర్ణయాలు సంస్థలో అమలులో ఉన్న విధివిధానాలు, నిబంధనల ప్రకారమే స్వతంత్రంగా తీసుకుంటారని, రాజకీయ జోక్యానికి ఎక్కడా అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యంగా సింగరేణి సంస్థ నైనీ బొగ్గు బ్లాకు కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్లు ముందుగా సైట్ విజిట్ చేయాలని, ఆ మేరకు గని అధికారుల నుంచి సైట్ విజిట్ సర్టిఫికెట్ పొందితేనే కాంట్రాక్టు లో బిడ్డింగ్ చేయడానికి అర్హత కల్పిస్తూ తానేదో కొత్త నిబంధన పెట్టినట్లు రాధాకృష్ణ పేర్కొన్నారని, ఈ నిబంధన దేశంలో మరెక్కడా లేదని కేవలం కొందరు భట్టి విక్రమార్కకు చెందిన వారికి కాంట్రాక్టు అప్పగించడానికే ఇలా చేశారంటూ కట్టు కథనాలను, పిట్ట కథలను అల్లి వార్త ప్రచురించారని విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన సైట్ విజిట్ చేయటం అనేది కేవలం సింగరేణిలో మాత్రమే ఉన్నది, తమ హయాంలో ప్రవేశ పెట్టింది అంత కన్నా కాదని రుజువులతో వివరించారు. 2018, 2021, 2023 లో కోలిండియా అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ రూపొందించిన సింగరేణి టెండర్ డాక్యుమెంట్ లో, ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ఎండీసీ, ఐఐటీ, ఐఐఎం, ఫైనాన్స్ విభాగం, డిఫెన్స్ విభాగం, గుజరాత్ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర చాలా కంపెనీల్లో చాలా ఏళ్లుగా ఉన్నట్లు, ఆయా కంపెనీలకు సంబంధించిన టెండర్ లేఖలను విలేకరులకు చూపించారు.కోలిండియా కు అనుబంధ సంస్థ అయిన సీఎంపీడీఐఎల్ వారు సింగరేణి సంస్థకు సూచించిన టెండర్ నిబంధనలలో సైట్ విజిట్ జరపడం తప్పనిసరి అని పేర్కొన్నదని సీఎంపీడీఐఎల్ నిబంధన మేరకే సింగరేణి సంస్థ 2018 నుంచి ఈ నిబంధనను పాటిస్తూ వస్తుందన్నారు. ఈ నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా పొందుపరిచారు అన్నది పూర్తి అవాస్తవమని పేర్కొన్నారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న నిబంధన అని, తాము కొత్తగా రూపొందించింది కాదు అని స్పష్టం చేశారు.

సింగరేణిలో డీజిల్ సరఫరా ను కాంట్రాక్టర్లకే అప్పగించడం ద్వారా మరో కుంభకోణానికి తెరలేపారన్న హరీశ్ రావు ఆరోపణలను ఆయన ఖండించారు. డీజిల్ సరఫరా విధానంలో మార్పులు కూడా తమ హయాంలో జరగలేదని, 2022లోనే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఈ విధానం అమలులోకి వచ్చిందని తెలిపారు. జీఎస్టీ విధాన మార్పులు, డీజిల్ దొంగతనాలు నివారించడానికే ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కాంట్రాక్టల్లోనూ ఈ పద్ధతే అమలులో ఉందన్న విషయాన్ని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ టెండర్లను రాష్ట్ర ముఖ్యమంత్రి బావ మరిదికి కట్టబెడుతున్నట్లు ఒక కట్టు కథను ప్రచారం చేస్తున్నారని, వారు పేర్కొన్నట్లుగా సుజన్ రెడ్డి కంపెనీ శోధా కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్. కంపెనీ ఎండి దీప్తి రెడ్డి. ఆమె మాజీ టీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కుమార్తె. ఆమె భర్త, ఆయన అల్లుడే సుజన్ రెడ్డి అని వివరించారు. అలాగే సింగరేణి వ్యాప్తంగా పలు కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్న ఐదు ప్రముఖ కాంట్రాక్టర్లు కూడా టీఆర్ఎస్ నేతలకు బంధువులు లేదా సన్నిహితులు అని వివరించారు. హరీశ్ రావుకు కానీ ఇంకా ఎవరికైనా కానీ అనుమానాలు ఉన్నట్లయితే తనను కోరినట్లయితే వివరించేవాడిని అని పేర్కొన్నారు. కేవలం నైనీ బ్లాక్ టెండర్ పైనే కాకుండా 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని రకాల టెండర్లపై కూడా విచారణ చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉన్నారని ఆయన రాగానే తాను స్వయంగా ఆయనతో మాట్లాడి విచారణకు ఆదేశించేలా చూస్తానని పేర్కొన్నారు. అప్పుడు వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయన్నారు.

“సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి. దీనిపై వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం బురదజల్లడం రాష్ట్రానికి నష్టం చేస్తుంది” అని హెచ్చరించారు.“నేను రాజకీయాల్లోకి వచ్చినది ఆస్తులు దోచుకోవడానికి కాదు. ప్రజల ఆస్తులను కాపాడటానికే వచ్చాను. సింగరేణి కార్మికుల చెమటతో ఏర్పడిన ఈ ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో రాబందులకు అప్పగించను” అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తాను మండుటెండలో పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహించి సింగరేణి గనులను సందర్శించానని, సింగరేణి కార్మికుల రక్తం, స్వేదముతో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ఇటువంటి బొగ్గు సంపద పైన ఎటువంటి రాబందులు, గద్దలు, పెద్దలను వాలకుండా చూడడమే తన కర్తవ్యమన్నారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచుకోవాల్సిన అవసరం అత్యంత కీలకమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గత పదేళ్లలో కొత్త బొగ్గు గనుల అభివృద్ధిలో తగిన ప్రయత్నాలు జరగకపోవడం వల్ల భవిష్యత్తులో ఉత్పత్తి, ఆదాయం తగ్గి వేలాది కుటుంబాల ఉపాధి ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో మార్పులు, గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యమైన బొగ్గు గనులను త్వరగా సొంతం చేసుకుని ఆపరేషన్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సింగరేణిని కేవలం బొగ్గుకే పరిమితం చేయకుండా క్రిటికల్ మినరల్స్ రంగంలోనూ విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణిపై తప్పుడు ప్రచారాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, సింగరేణి మేనేజ్మెంట్ మరియు కార్మికులు పూర్తి కమిట్మెంట్తో సంస్థ భవిష్యత్తును కాపాడుతారని స్పష్టం చేశారు. 40 సంవత్సరాలుగా ఉన్నత విలువలతో తాను పనిచేస్తున్నాననీ, తన వ్యక్తిత్వ హననానికి రాధాకృష్ణ పూనుకున్నారని, అందుకే వాస్తవాలు వివరించానన్నారు. కనుక రాధాకృష్ణ తాను రాసిన రాతలు అవాస్తవమని,తిరిగి ప్రజలకు వివరించాలని, లేనట్లయితే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. తాను 40 సంవత్సరాలుగా కొన్ని ఉన్నత విలువలతో పనిచేస్తున్నానని,తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనుకుంటే చూస్తూ ఊరుకోనన్నారు.

# మాదిగ శక్తి ఏర్పాటు కార్యక్రమం ఘన విజయం

**సామాజిక న్యాయం ఆర్థిక సాధికారత సాంస్కృతిక స్వాభిమానమే లక్ష్యం**

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)



మాదిగ జాతి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలనే సంకల్పంతో నిర్వహించిన మాదిగ శక్తి ఏర్పాటు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, ఆలోచనాత్మకంగా సాగింది. ఈ కార్యక్రమంలో మాదిగల సాంఘిక,ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితులపై లోతైన విశ్లేషణ చేస్తూ,రాబోయే తరాలకు దిశానిర్దేశం చేసే విలువైన సూచనలు చేశారు. మాదిగ జాతి అభివృద్ధికి స్పష్టమైన విజన్ ప్రముఖ సినీ దర్శకులు బి. నర్సింగరావు మాట్లాడుతూ విద్యే ఆయుధం, ఐక్యతే బలం అని పేర్కొన్నారు. మాదిగ యువత చదువు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. సాంస్కృతిక స్వాభిమానాన్ని కాపాడుకుంటూనే ఆధునిక సమాజానికి అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సంఘటిత పోరాటమే శాశ్వత పరిష్కారం మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ మాదిగల హక్కులు సాధించాలంటే సంఘటిత శక్తి తప్పనిసరి అని స్పష్టం చేశారు.రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్ అమలు, సంక్షేమ పథకాల పర్యవేక్షణలో మాదిగలు చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయంగా, సామాజికంగా మాదిగలు బలపడాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. కార్యాచరణకు మాదిగ శక్తి కార్యవర్గం సంకల్పం ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ శక్తి కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సభలో వచ్చిన సూచనలు కేవలం మాటలకే పరిమితం కాకుండా, కార్యాచరణ రూపంలో ప్రజల మధ్యకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మాదిగ శక్తిని విస్తరించే దిశగా అడుగులు వేయనున్నట్లు తెలిపారు. మాదిగ జాతికి కొత్త ఉద్యమానికి నాంది మొత్తంగా ఈ మాదిగ శక్తి ఏర్పాటు కార్యక్రమం మాదిగ జాతిలో చైతన్యం, ఐక్యత,పోరాట స్ఫూర్తిని మరింత బలపరిచిన చారిత్రాత్మక వేదికగా నిలిచింది. భవిష్యత్తులో మాదిగల రాజకీయ, సామాజిక,ఆర్థిక విముక్తికి ఈ వేదిక మార్గదర్శకంగా నిలవనుందన్న విశ్వాసం వ్యక్తమైంది.ఈ కార్యక్రమం లో వివిధ రాజకీయ నాయకులు మేధావులు పాల్గొన్నారు

# పశ్చిమ బెంగాల్‌లో అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

**కేయూసీసీసీఎస్ స్పెషల్ ఆపరేషన్‌లో ? భారీ విజయం**
**రూ.9 లక్షల బంగారం స్వాధీనం**
**పోలీస్ టీంకు ఏసీపీ చేత నగదు రివార్డులు**

హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)

వరంగల్ నగరంలో వరుసగా చోటుచేసుకున్న బంగారు ఆభరణాల దొంగతనాలకు చెక్ పెడుతూ కేయూసీ, సీసీఎస్ పోలీసులు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి అంతర్ రాష్ట్ర దొంగను అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.9 లక్షల విలువైన 6 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను కేయూసీ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ హనుమకొండ పి. నర్సింహ రావు వెల్లడించారు. అరెస్టు అయిన నిందితుడు ఫిరోజ్ షేక్ (25), తండ్రి అజ్గర్ షేక్, వృత్తి కూలీ, మజ్‌పార్ గ్రామం, బెల్దంగా మండలం, ముర్షిదాబాద్ జిల్లా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందినవాడని తెలిపారు. ఇతడు హ్యాబిట్యువల్ ఆఫెండర్ కాగా, గతంలో పశ్చిమ బెంగాల్‌లో పలు దొంగతనాల కేసుల్లో ఏడు సార్లు జైలు శిక్ష అనుభవించిన వ్యక్తి అని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, తేది 10-01-2026 న ఫిరోజ్ షేక్ గ్యాంగ్ సభ్యులు వరంగల్ నగరానికి వచ్చి శివసాయి కాలనీ, గోపాల్‌పూర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో పగటి పూట తాళాలు పగులగొట్టి సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే స్పందించి కేయూసీ, సీసీఎస్ బృందాలతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. తేది 13-01-2026 న గ్యాంగ్‌కు చెందిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి చోరీ చేసిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని జైలుకు పంపించారు. విచారణలో నిందితులు గత ఏడాది 2025 డిసెంబర్ 17న హనుమకొండలోని పరిమళ కాలనీ మరియు సప్తగిరి కాలనీలలో రెండు ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. ఈ రెండు కేసుల్లో ఫిరోజ్ షేక్ కీలక పాత్ర పోషించినట్టు విచారణలో వెల్లడైంది. అయితే ఆరోగ్య సమస్యల కారణంగా ఫిరోజ్ షేక్ గ్యాంగ్ సభ్యులతో కలిసి 10-01-2026 న వరంగల్‌కు రాలేదని, చోరీ చేసిన బంగారాన్ని తన వద్దే దాచుకున్నాడని పోలీసులు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీసీపీ సెంట్రల్ జోన్ ధారా కవిత పర్యవేక్షణలో కేయూసీసీసీఎస్ స్పెషల్ టీం పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి పంపించారు. ఈ బృందం అక్కడ తొమ్మిది రోజుల పాటు మకాం వేసి, నిందితుడు ఫిరోజ్ షేక్‌ను చాకచక్యంగా అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి రూ.9 లక్షల విలువైన 6 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసి హనుమకొండకు తీసుకొచ్చింది. ఈ కేసుల్లో క్రైమ్ నం. 669/2025, క్రైమ్. నం 670/2025 (యూ/ఎస్ 331(3), 305(ఎ) బిఎన్ఎస్ కేయూసి పోలీస్ స్టేషన్) కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. వరుస దొంగతనాల కేసులను ఛేదించి అంతర్ రాష్ట్ర నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన కేయూసి, సీసీఎస్ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఏసీపీ హనుమకొండ పి. నర్సింహ రావు ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డులు అందజేశారు.

# మేడారం జాతరకు భారీ ఏర్పాట్లు

**రూ.50 కోట్లతో స్నాన ఘట్టాలు**
**నిరంతర నీరువిద్యుత్ సరఫరా**

**హైద్రాబాద్, మేడారం, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్కసారలమ్మ మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో, జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 28న ప్రారంభమయ్యే మహా జాతర సందర్భంగా భక్తులు జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించేందుకు నీటిపారుదల శాఖ గత జాతరల కంటే అదనపు సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. రెడ్డిగూడెం నుంచి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టాన్ని ఒకే స్థాయిలో కొనసాగించేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. జంపన్న వాగులోని 29 ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్‌లో పూడిక తొలగించి, సబ్‌మర్సిబుల్ పంపులు అమర్చి, బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్‌కు నిరంతర నీటి సరఫరా అందేలా పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. నీటిపారుదల శాఖ ద్వారా సుమారు రూ.50 కోట్ల నిధులతో ఈ ఏర్పాట్లు చేపట్టగా, జంపన్న వాగు పొడవునా 348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్, 119 డ్రెస్సింగ్ చేంజింగ్ రూములు ఏర్పాటు చేశారు. నీటి మట్టాన్ని సమానంగా ఉంచేందుకు 9 క్రాస్ బండ్లు నిర్మించడంతో పాటు, స్నాన ఘట్టాల వద్ద ఉన్న మెట్లకు మరమ్మత్తులు చేపట్టారు. జంపన్న వాగు జలాలు కలుషితం కాకుండా నిరంతర క్లోరినేషన్ నిర్వహిస్తున్నారు. తాడ్వాయి మండలంలోని దట్టమైన అడవుల్లో జరిగే ఈ మహా జాతర సందర్భంగా అటవీ సంపద, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు, దట్టమైన అడవుల గుండా వాహనాల రాకపోకల వేగాన్ని నియంత్రించడం, అటవీ సంపద ధ్వంసం కాకుండా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడం వంటి పనులు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పార్కింగ్ సదుపాయాలను కూడా కల్పించారు. మేడారం జాతరలో అత్యంత కీలకమైన విద్యుత్ సరఫరా విభాగం కూడా 24 గంటలూ నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఇందుకోసం 911 విద్యుత్ స్తంభాలు, 196 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి,



వీటి నిర్వహణకు 350 మంది అదనపు సిబ్బందిని నియమించారు. 43 పార్కింగ్ ప్రాంతాలకు విద్యుత్ సదుపాయం కల్పించగా, జాతర ప్రాంతంలోని 11 కేవీ, 33 కేవీ సబ్‌స్టేషన్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేశారు. భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని జంపన్న వాగు వద్ద 11 కేవీ, 33 కేవీ లైన్లు క్రాస్ అయ్యే ప్రాంతాల్లో ఆరు గస్తీ టవర్లు ఏర్పాటు చేయడంతో పాటు, 50 ప్రాంతాల్లో ప్రత్యేక ఎమర్జెన్సీ బృందాలను నియమించారు. తాడ్వాయిపస్రా మార్గంలో పెట్రోలింగ్ టీమ్‌లను కూడా మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపట్టిన ఈ విస్తృత ఏర్పాట్లతో ఈసారి మేడారం మహా జాతర భక్తులకు మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు పూర్తయ్యాయి.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఇంటివద్దే ఫిర్యాదు స్వీకరించిన కమలాపూర్ పోలీసులు



**కమలాపూర్, 24 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

మర్రిపల్లి గూడెం గ్రామానికి చెందిన కోడెం ఇంద్ర తేజ (తండ్రి రమేష్) అనే వ్యక్తి గత డిసెంబర్ 4, 2025న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో కమలాపూర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రమాదంలో గాయపడిన అనంతరం వైద్యం పొందుతున్న ఇంద్ర తేజ, ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయలేని స్థితిలో ఉన్నాడు. ఈ పరిస్థితుల్లో, ఈనెల 24న ఫోన్ ద్వారా కమలాపూర్ ఎస్‌హెచ్‌ఓకు ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలియజేశాడు. సమాచారం అందుకున్న వెంటనే కమలాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి. నవీన్ స్పందించి, బాధితుడికి న్యాయం జరగాలన్న ఉద్దేశంతో వెంటనే చర్యలు తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు ఎస్ఐ దిలీప్, కానిస్టేబుల్ ఉదయ్‌లను పిర్యాదుదారుని నివాసానికి పంపించి, అక్కడే బాధితుడి నుంచి పూర్తి వివరాలతో ఫిర్యాదు స్వీకరించారు. పిర్యాదు ఆధారంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో సంబంధిత కేసుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు రావడం సాధ్యంకాని పరిస్థితుల్లో కూడా బాధితుల వద్దకే వెళ్లి ఫిర్యాదులు స్వీకరిస్తామని, ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఇన్స్పెక్టర్ పి. నవీన్ పేర్కొన్నారు. పోలీసుల ఈ చర్యపై స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాధితులకు అండగా నిలిచిన కమలాపూర్ పోలీసులను అభినందించారు.

## ప్రజల రక్షణ కోసం 24X7 పనిచేస్తాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**వరంగల్, 24 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**



సమాజ రక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ 24 గంటలు, వారంలో ఏడు రోజులు నిరంతరంగా పనిచేయాల్సి ఉంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. పోలీస్ కమిషనరేట్ ఆర్మ్‌డ్ రిజర్వ్‌కు చెందిన సాయుధ పోలీసులకు పదిహేను రోజుల పాటు నిర్వహించిన పునఃశ్చరణ శిక్షణ తరగతులు శనివారం విజయవంతంగా ముగిశాయి. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, సిబ్బంది నిర్వహించిన పోలీస్ పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నిరంతర సాధన ద్వారా విధుల్లో మరింత నైపుణ్యం సాధించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని అన్నారు. పునఃశ్చరణ శిక్షణ తరగతుల ద్వారా నేర్చుకున్న అంశాలపై ప్రతి సిబ్బంది పూర్తి స్థాయిలో పట్టు సాధించాలని సూచించారు. ఈ శిక్షణలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి తగిన రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ట్రైనీ ఐపీఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, సురేంద్ర, అంతయ్య, ఆర్ఐలు సతీష్, చంద్రశేఖర్, శ్రీధర్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**ఎమ్మెల్యే రేవూరి కృషితో భక్తులకు సకల సౌకర్యాలు**
**పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**ఆత్మకూర్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



సమ్మక్క జన్మస్థానమైన అగ్రంపహాడ్‌లో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమర్థ నాయకత్వంతో విశేషంగా అభివృద్ధి చేశారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్‌లోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదాసి శ్రీధర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురైన ఈ జాతరను కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకువచ్చి సమగ్రంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే లక్షలాది భక్తులకు రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర సకల మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ఆదర్శంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులందరూ సమ్మక్క జన్మస్థానంలో వనదేవతలను దర్శించుకుని సమ్మక్క సారలమ్మల అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు. వనదేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో పాటు పాడిపంటలతో తులతూగాలని మాదాసి శ్రీధర్ వనదేవతలను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగుల రాజు, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాకుబ్ పాషా, కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆడెపు సర్వేశం, మాదాసి అనిల్, శీలం రవి, గుండాల నాగేష్, ఎండి అక్తర్, రేగుల అనిల్, తిరుపతి, కందగట్ల రవీందర్, గోపు సాయిరాం, రాజేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## సమాన సమాజాన్ని నిర్మించే ప్రయత్నంలో యోగి వేమన్ ఒకరు





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

యోగి వేమన్ సహా అందరు మహానుభావులు సమాన సమాజాన్ని, సామరస్యపూర్వక సమాజాన్ని నిర్మించడం కోసం ఒకే విషయాన్ని చెప్పారని, ఆయన జయంతిని జరుపుకోవడం మన బాధ్యత అని మాజీ మంత్రి అరవింద్ లింబావలి అన్నారు. మహాదేవపుర నియోజకవర్గ దొడ్డ కన్నాలి లోని వేమన క్రీడా మైదానంలో జరిగిన వేమన జయంతి సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, శ్రీ మహాయోగి వేమన్ మరియు హేమరెడ్డి మల్లమ్మ సమాజంలో సామరస్యాన్ని నెలకొల్పడానికి తమ సర్వస్వాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తులు అని అన్నారు. ఈ ఇద్దరు మహానుభావులు తమ ప్రసంగాల ద్వారా, కుల భేదాలను పక్కనపెట్టి సమాజాన్ని ఐక్యం చేయాలనే అవగాహనను ప్రజల్లో కలిగించారు. సమాజంలో ఉన్నత, తక్కువ అనే భావన ఉండకూడదని కృషి చేసిన వారిలో, మహా యోగి వేమన మరియు హేమరెడ్డి మల్లమ్మ కూడా ముందంజలో ఉన్నారు. సమాజానికి వారి సహకారం అపారమైనది. కుల భేదాలను పక్కనపెట్టి మానవత్వానికి విలువ ఇచ్చి సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అటువంటి గొప్ప నాయకులను మనం ఎప్పటికీ మరచిపోలేము. రాబోయే రోజుల్లో అందరి మహానుభావుల జీవిత చరిత్రలను పుస్తక రూపంలో తీసుకురావడానికి కృషి చేస్తానని మాజీ మంత్రి అరవింద్ లింబావలి అన్నారు. ఈ సందర్భంగా మహదేవపుర నియోజకవర్గ ఎమ్మెల్యే మంజుల అరవింద్ లింబావలి, నగర్ మండల అధ్యక్షుడు శ్రీధర రెడ్డి, గ్రామాంతర మండల అధ్యక్షుడు హెచ్ ఎస్ పిల్లప్ప, విధాన పరిషత్ సభ్యుడు హెచ్ ఎస్ గోపీనాథ్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు మరియు సిఎంఆర్ఐటి విద్యా సంస్థ వ్యవస్థాపకుడు కె సి రామమూర్తి మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి జనవరి 26న జాతీయ జెండా ఆవిష్కరణ

**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 26వ తేదీ ఉదయం 8.00 గంటలకు విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సర్కులర్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయంలోని బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా హాజరై జాతీయ పండుగను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## అమ్మవారిపేట సమ్మక్క జాతరలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

**జాతర ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్**





**మడికొండ, 24 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా 9వ రోజు షెడ్యూల్ మేరకు (మతపరమైన ప్రాంతాలు) శుక్రవారం అమ్మవారిపేట సమ్మక్క జాతర వద్ద విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మడికొండ ఎస్‌హెచ్‌వో పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎస్ఐలు రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతరకు హాజరైన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులను ఉద్దేశించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, అలాగే ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండి సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని పోలీసులు సూచించారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, చిన్న నిర్లక్ష్యమే ప్రాణాంతకంగా మారుతుందని ఈ సందర్భంగా వివరించారు. అవగాహన కార్యక్రమం అనంతరం ఎస్‌హెచ్‌వో మడికొండ పుల్యాల కిషన్ పోలీస్ సిబ్బందితో కలిసి జాతర ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. జాతర ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ లైటింగ్, తాగునీటి సదుపాయాలు, శుభ్రత చర్యలు, పారిశుధ్య నిర్వహణ, భక్తుల రాకపోకలకు అనుకూల ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించగా, అన్ని పనులు నిర్దేశిత గడువులోనే పూర్తయ్యాయని ఎస్‌హెచ్‌వో తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, శాంతిభద్రతలు భంగం కలగకుండా పోలీస్ శాఖ తరపున పూర్తి స్థాయి పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కొనసాగిస్తామని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి జాతరను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా లింగ వివక్షత నివారణకు విస్తృత కార్యక్రమాలు





### గర్భిణీలకు ఎస్‌ఎంఎస్ అవగాహన, బాలికలకు కానుకలు, మిల్క్ బ్యాంక్‌కు బ్రెస్ట్ పంపుల అందజేత

**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని లింగ వివక్షతను తగ్గించడమే లక్ష్యంగా హనుమకొండ జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గౌరవ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశాల మేరకు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా రూపొందించిన సంక్షిప్త అవగాహన సందేశాన్ని (ఎస్ఎంఎస్) శనివారం నుంచి వారి మొబైల్ ఫోన్లకు పంపిణీ చేయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడో నెల నిండిన 386 మంది గర్భిణీ స్త్రీలకు ఎస్ఎంఎస్ ద్వారా సందేశం పంపించారు. గర్భం దాల్చిన వెంటనే ఏఎన్ఎం వద్ద నమోదు చేసుకోవడం తప్పనిసరిగా చేయాలని, పుట్టబోయే బిడ్డ అమ్మాయా అబ్బాయా అని అడగడం నేరమని, పి.సి.పి.ఎన్.డి.టి చట్టం ప్రకారం లింగ నిర్ధారణ కోరిన వారికీ, తెలిపిన వారికీ మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు జరిమానా ఉంటుందని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అనుమానం కలిగితే 6300030940 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే గర్భిణీగా నమోదు చేసుకున్న దంపతులకు తప్పనిసరిగా చేయాల్సిన నాలుగు వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాల్సిన ప్రాధాన్యత, సాధారణ ప్రసవం తల్లిబిడ్డ ఆరోగ్యానికి ఉత్తమమని వివరించే ప్రత్యేక లేఖను కూడా రూపొందించారు. ఈ లేఖను సంబంధిత ఆరోగ్య సిబ్బంది దంపతుల గృహాలను సందర్శించి అందజేయనున్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం, పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలలో అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. బాలికలు అన్ని రంగాల్లో బాలురకు దీటుగా రాణిస్తున్నారని, బాలికల పట్ల ఎలాంటి వివక్ష తగదని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కాన్ సెంటర్లలో లింగ వివక్షతపై దంపతులకు అవగాహన కల్పిస్తూ, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించబోమని ప్రతిజ్ఞ చేయించామన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు ఇతర విభాగాల సహకారంతో ఈ నెల 30వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. గౌరవ జిల్లా కలెక్టర్ అనుమతితో హనుమకొండ, పరకాల ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రుల్లో పుట్టిన బాలికలకు అవసరమైన వస్తువులు, దుస్తులు, దోమతెర, బెడ్‌తో కూడిన కిట్లను కానుకగా అందజేసి తల్లిదండ్రులను సత్కరించి అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్మాయి అయినా, అబ్బాయి అయినా సమానంగా ఆదరించాలని, లింగ నిర్ధారణను ప్రోత్సహించినా, నిర్వహించినా చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. శనివారం ఉదయం లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రం నుంచి గోపాల్‌పూర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరం స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలతో అవగాహన సమావేశం, ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. సాధారణ ప్రసవాలను ఎక్కువగా నిర్వహిస్తూ, లింగ నిర్ధారణపై అవగాహన కల్పిస్తూ బాలికల నిష్పత్తి పెంపులో విశేష కృషి చేస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ ఎల్. రాధికను అంబేద్కర్ భవన్‌లో గౌరవ అదనపు కలెక్టర్ ఎన్. రవి సన్మానించారు. అదేవిధంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలోని మిల్క్ బ్యాంక్‌కు ఆరు బ్రెస్ట్ పంపులను అందించడం అభినందనీయమని డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య తెలిపారు. వీటి ద్వారా తల్లుల నుంచి దాతల పాలను సేకరించి అవసరమున్న శిశువులకు వినియోగించడంతో పాటు శిశు గృహాలకు అందజేయనున్నట్లు తెలిపారు. బ్రెస్ట్ పంపులను అందించిన ఎన్. విజయేందర్ రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమాల్లో జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్ రావు, డీటీసీఓ హిమబిందు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీన, వైద్యులు, సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీలో ఇంటర్ కాలేజ్ తైక్వాండో సెలెక్షన్స్ ఘనంగా నిర్వహణ



**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఈరోజు కాకతీయ యూనివర్సిటీలో ఇంటర్ కాలేజ్ తైక్వాండో సెలెక్షన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సెలెక్షన్స్‌కు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ప్రొఫెసర్ వెంకయ్య హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు కఠినమైన కృషి చేసి యూనివర్సిటీకి మెడల్స్ సాధించి గౌరవం తీసుకురావాలని సూచించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని అన్నారు. కాకతీయ యూనివర్సిటీలో క్రీడాకారులకు మెరుగైన క్రీడా సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్లేయర్లకు టి.ఏ & డి.ఏలను పెంచడంతో పాటు ప్రతి క్రీడాకారుడికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా కాకతీయ యూనివర్సిటీని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత స్థానానికి తీసుకెళ్లాలనే ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. ఈ సెలెక్షన్స్‌లో కాకతీయ యూనివర్సిటీ సెలెక్టర్స్‌గా నలంద డిగ్రీ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్ కే. రమేష్, కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శశికాంత్, జీసీటీ ఫిజికల్ డైరెక్టర్ నమైండ్ల రమేష్, డిస్ట్రిక్ట్ కోచ్ వెంకట్ స్వామి, కిట్స్ వరంగల్ ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు, అబ్బాస్ గారు తదితరులతో పాటు తైక్వాండో టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని యూనివర్సిటీ క్రీడా విభాగ అధికారులు తెలిపారు.

## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ జట్టుకు ఎంపికైన కేయూ క్రీడాకారిణులు



**వరంగల్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జనవరి 26 నుంచి ఫిబ్రవరి 2 వరకు చెన్నైలోని అన్నా యూనివర్సిటీలో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ మహిళల క్రికెట్ టోర్నమెంట్‌కు కాకతీయ యూనివర్సిటీ మహిళల క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జట్టులో వరంగల్, కాకతీయ యూనివర్సిటీ వ్యాయామ కళాశాల నుంచి ఎస్. జ్యోతిర్మయి, కే. కావ్య, యూనివర్సిటీ కాలేజీ నుంచి బి. వెన్నెల నాయక్, ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల నుంచి వి. సుజాత, హనుమకొండ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుంచి ఎల్. ఝాన్సీ, టి. శ్యామల, మహబూబాబాద్ టీజీ టి.డబ్ల్యూ.ఆర్.డి.సి నుంచి జి. మోహన్ శ్రీ, జే. అనుష, కొత్తగూడెం టీజీ టి.డబ్ల్యూ.ఆర్.డి.సి, టిడబ్ల్యూ ఆర్.డి.సి నుంచి ఎస్. తుష్మ రేఖ, డి. యసస్విని, ఖమ్మం డి.ఆర్.ఎస్. కాలేజీ నుంచి ఎం. భవ్య శ్రీ, వై. రాధిక, హనుమకొండ కాకతీయ గవర్నమెంట్ కాలేజీ నుంచి ఎం. నవ్య, హనుమకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి వి. చైతన్య, వరంగల్ కిట్స్ కాలేజీ నుంచి ఎం. ధాత్రి శ్రీ ఎంపికయ్యారు. ఈ జట్టుకు కోచ్‌గా కేశవ డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ ఎం. కుమారస్వామి, మేనేజర్‌గా హనుమకొండ గీతాంజలి డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ మొహమ్మద్ అలీ వ్యవహరిస్తారని ఆచార్య వెంకయ్య తెలిపారు. ఎంపికైన క్రీడాకారిణులు సౌత్ జోన్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి కాకతీయ యూనివర్సిటీకి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ఆరూరి వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్ రావు

**జనగామ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



జనగామ జిల్లా జాఫర్‌గడ్ మండలం ఉప్పుగళ్ళు గ్రామంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆరూరి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన కొద్దిసేపు మౌనం పాటించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఆరూరి వెంకటమ్మ కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామానికి కూడా ఆదర్శప్రాయమైన మహిళగా గుర్తింపు పొందారని అన్నారు. నిరాడంబరమైన జీవనం, సేవాభావంతో కూడిన ఆచరణ ఆమె ప్రత్యేకతలని పేర్కొన్నారు. ఆమె చూపిన విలువలు, సంస్కారాలే ఆరూరి రమేష్ ప్రజాసేవలో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలిచాయని తెలిపారు. వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, పిండప్రదానం కార్యక్రమాలు నిర్వహించగా, కుటుంబ సభ్యులు కన్నీటి వీడ్కోలు పలికారు. గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆరూరి వెంకటమ్మ జీవితం, సేవలను స్మరించుకుంటూ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, వారి కుటుంబ సభ్యులు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళ్లు అర్పించారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు ప్రత్యేక అతిథిగా పింగిళి కళాశాల విద్యార్థిని శివాని ఎంపిక



**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జనవరి 26వ తేదీన న్యూఢిల్లీ లోని కర్తవ్య పథ్ వద్ద జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి), హనుమకొండలో బిఎస్సి తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎ. శివాని ఎంపికయ్యారు. 'మై భారత్' వాలంటీర్లలో నుంచి "100 బెస్ట్ మై భారత్ వాలంటీర్స్"గా ఎంపికైన శివానికి ఈ ప్రతిష్ఠాత్మక వేడుకల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొనే అరుదైన అవకాశం లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ డా. బి. చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు ఇ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత విద్యార్థినికి అవసరమైన సూచనలు, సలహాలు అందజేసి హృదయపూర్వకంగా అభినందించారు. జనవరి 22వ తేదీన కాజీపేట నుంచి న్యూఢిల్లీకి శివాని బయలుదేరనున్నట్లు ప్రిన్సిపాల్ డా. బి. చంద్రమౌళి తెలిపారు. ఈ వేడుకలకు శివానితో పాటు ఆమె తండ్రి సతీష్‌కు కూడా హాజరయ్యే అవకాశం లభించిందన్నారు. ఈ ఘనత సాధించిన శివానిని కళాశాలలోని వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## మల్లెమోని గూడలో గృహ సమస్యలు పరిష్కరిస్తాం

### పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్ :**

వికారాబాద్ జిల్లా పరిగి మునిసిపాలిటీ పరిధిలోని మల్లెమోని గూడ ప్రాంతా సమీపంలో 16 ఎకరాలలో ఉన్న శాఖపూర్ గ్రామాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. పరిగి మునిసిపాలిటీ పరిధిలోని మల్లెమోని గూడలో కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరిగి జనాభా రోజు రోజుకు అధికమవుతుండటంతో, అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతానికి సమీపంలో 16 ఎకరాలలో ఉన్న శాఖపూర్ గ్రామాన్ని "రాజీవ్ గాంధీ నగర్" గా నామకరణం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మల్లెమోని గూడలో ఒకే ఇంట్లో రెండు నుంచి మూడు కుటుంబాలు నివసిస్తూ ఇబ్బందులు పడుతున్న అర్హులైన కుటుంబాలందరికీ రాజీవ్ గాంధీ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, కొత్తగా ఇళ్లు నిర్మించి అందజేస్తామని హామీ ఇచ్చారు. గతంలో మీర్జాపూర్ సమీపంలో సోనియా గాంధీ నగర్, మన్నెగూడలో వైయస్సార్ నగర్, కండ్లపల్లి వద్ద రాజీవ్ గాంధీ నగర్‌లను నిర్మించి, పేదలకు నివాస సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గుర్తు చేశారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తుల ఘన దర్శనం ప్రత్యేక పూజలు, మహదాశీర్వచనం





**వరంగల్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ఈ రోజు ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలకు చెందిన ప్రధాన న్యాయమూర్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం అర్చకులు వేదోక్త మంత్రోచ్చారణలతో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించగా, న్యాయమూర్తులు అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు. పూజల అనంతరం దేవాలయ స్నపన మండపంలో మహదాశీర్వచన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రాలను న్యాయమూర్తులకు భక్తిపూర్వకంగా బహూకరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం భక్తి భావంతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా నిలిపింది. అనంతరం దేవాదాయ శాఖ ఉప కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించిన రామల సునీతని ఆలయ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యమ్ ఆధ్వర్యంలో ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, నార్ల సుగుణ, అనంతుల శ్రీనివాస్, బింగి సతీష్ తదితరులు రామల సునీతకి పుష్పగుచ్చాలు అందజేసి దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ తరఫున జ్ఞాపిక (మెమొంటో)ను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు, ఆలయ అర్చకులు భద్రకాళి శేషులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది.

# ఎస్సై సీపీఆర్ చేసినా.. దక్కని ప్రాణం





**దామెర, 24 జనవరి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

దామెర పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్న ఓ హృదయ విదారక ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. దామెర గ్రామానికి చెందిన భాషబోయిన రాజాలు (58) పోలీస్ స్టేషన్ సమీపంలోని వాటర్ ట్యాంక్ వద్ద కూర్చుని, అక్కడే ఉన్న ఇతరులతో సాధారణంగా మాట్లాడుకుంటున్న సమయంలో అకస్మాత్తుగా అస్వస్థతకు గురై ఒక్కసారిగా కింద పడిపోయాడు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై, అక్కడే విధుల్లో ఉన్న దామెర పోలీస్ స్టేషన్ ఎస్సై కొంక అశోక్ కి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై అశోక్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను గ్రహించిన ఆయన, మానవతా దృక్పథంతో రాజాల ప్రాణాలు నిలిపేందుకు తక్షణమే సీపీఆర్ నిర్వహించారు. ప్రాణాన్ని కాపాడేందుకు తన శాయశక్తులన్నింటినీ వినియోగిస్తూ నిరంతరంగా ప్రయత్నాలు చేశారు. అయితే, ఎంతగా ప్రయత్నించినప్పటికీ రాజాలకు స్పందన లేకపోవడంతో వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కొద్ది సేపటికే సంఘటనా స్థలానికి చేరుకున్న 108 అత్యవసర వైద్య సిబ్బంది రాజాలను పరీక్షించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ వార్తతో అక్కడి వాతావరణం విషాదంగా మారింది. మానవతా భావానికి నిలువెత్తు నిదర్శనంగా ఎస్సై కొంక అశోక్ మృతదేహాన్ని అక్కడే వదిలేయకుండా, తన స్వహస్తాలతో ట్రాక్టర్‌లో ఎక్కించి, రాజాల మృతదేహాన్ని అతని స్వగ్రామానికి చేర్చారు. పోలీసు అధికారిగా మాత్రమే కాకుండా, ఒక మనిషిగా ఆయన చూపిన సహానుభూతి, బాధ్యతాభావం స్థానికులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, గ్రామస్తులు ఎస్సై అశోక్ సేవాభావాన్ని, మానవతా దృక్పథాన్ని కొనియాడుతూ హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తించే పోలీసు అధికారుల పాత్ర ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి రుజువు చేసిందని వారు పేర్కొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించడం మనందరి బాధ్యత : జిల్లా కలెక్టర్ డా. సత్య శారద





**వరంగల్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 సందర్భంగా రోడ్డు భద్రత నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. శనివారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో పోచమ్మమైదానం నుండి వరంగల్ చౌరస్తా వరకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రహదారి భద్రతపై అధికారులు, ప్రజలు, యువకులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పోచమ్మమైదానం నుండి వరంగల్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీ "హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి" వంటి నినాదాలతో ఉత్సాహంగా కొనసాగింది. ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యంగా జిల్లాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఎంతో కీలకమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, తనిఖీలు, జరిమానాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత బాధ్యతతో నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయగలమని కలెక్టర్ తెలిపారు.

# కోతుల బెడదతో ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ జీవనం అతలాకుతలం

**హైద్రాబాద్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతూ సామాన్య ప్రజల నిత్యజీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ములుగు జిల్లాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లోకి చొరబడి ఇళ్లపైకప్పులు, వీధులు, పొలాలు, రహదారులు, పాఠశాలల పరిసరాల్లో స్వేచ్ఛగా తిరుగుతూ భయానక పరిస్థితులను సృష్టిస్తున్నాయి. పంటలను నాశనం చేయడమే కాకుండా చిన్నారులు, మహిళలు, వృద్ధులపై దాడులకు దిగుతుండటంతో గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. ఉదయం పనుల కోసం బయటకు వెళ్లాలన్నా, సాయంత్రం వేళ ఇంటి బయట కూర్చోవాలన్నా ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు కోతుల దాడులకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో ఇళ్లలోనే ఉండిపోవాల్సి వస్తోంది. రహదారులపై నడిచివెళ్తున్న వారిని వెంబడించడం, ద్విచక్ర వాహనాలపై దూకడం, ఇళ్లలోకి చొరబడి ఆహారాన్ని ఎత్తుకెళ్లడం వంటి ఘటనలు నిత్యకృత్యంగా మారాయి. కొన్ని గ్రామాల్లో పిల్లలను పాఠశాలలకు పంపడానికే తల్లిదండ్రులు భయపడుతున్నారు. కోతుల బెడదతో అత్యధికంగా నష్టపోతున్నది రైతులే. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, మిర్చి, పప్పుధాన్యాలు, కూరగాయలు వంటి పంటలను కోతులు గుంపులుగా వచ్చి ధ్వంసం చేస్తున్నాయి. నెలల తరబడి కష్టపడి పండించిన పంటలు కళ్లముందే నాశనం అవుతుండటంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రైతులు రాత్రిళ్లు పొలాల్లో కాపలాగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా కోతుల దాడులను అడ్డుకోవడం రైతులకు సాధ్యంకాకుండా మారింది. ఇటీవల మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాజులకొత్తపల్లి గ్రామంలో జరిగిన ఘటన ఈ సమస్య ఎంత ప్రమాదకరంగా మారిందో స్పష్టంగా చూపించింది. ఎడమల కమలమ్మ అనే వృద్ధురాలిపై కోతులు అకస్మాత్తుగా దాడి చేయడంతో ఆమె కిందపడిపోయి నడుం విరిగి తీవ్ర గాయాల పాలయ్యారు. ఆమెకు శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన గ్రామ ప్రజలనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలను కలచివేసింది. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అయితే పరిస్థితి మరింత విషమంగా మారుతుందనే భయం ప్రజల్లో నెలకొంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని పలు గ్రామాల్లో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల వద్ద కూడా కోతుల సంచారం పెరిగింది. మధ్యాహ్న భోజన సమయంలో ఆహారంపై దాడి చేయడం, పిల్లలపై దూకడం వంటి ఘటనలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల భద్రతే ప్రశ్నార్థకంగా మారడంతో విద్యా హక్కే ప్రమాదంలో పడుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అటవీ నిపుణుల అభిప్రాయం ప్రకారం అడవుల నరికివేత, సహజ ఆహారం తగ్గిపోవడం, నీటి కొరత వంటి కారణాల వల్ల కోతులు గ్రామాల వైపు తరలివస్తున్నాయి. గ్రామాల్లో చెత్త నిర్వహణ లోపాలు, ఆహారం సులభంగా దొరకడం కూడా కోతుల సంఖ్య పెరగడానికి కారణాలుగా పేర్కొంటున్నారు. అయితే సమస్య తీవ్రతకు అనుగుణంగా అధికార యంత్రాంగం స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కోతుల బెడదపై గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో బాధ్యతలు ఒకరిపై ఒకరు నెట్టేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అప్పుడప్పుడు చేపట్టే తాత్కాలిక చర్యలతో సమస్యను అదుపు చేయడం సాధ్యం కావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కోతుల నియంత్రణకు శాస్త్రీయమైన, దీర్ఘకాలిక ప్రణాళిక అమలు చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కోతుల సంఖ్యపై సమగ్ర సర్వే నిర్వహించడం, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం, అడవుల్లో ఆహారం మరియు నీటి వసతులు కల్పించడం, కోతుల దాడుల వల్ల గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం, పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మొత్తాన్ని కోతుల బెడద చుట్టుముట్టిన ఈ సమయంలో ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడే దిశగా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు, మరిన్ని బాధలు తప్పవని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# డి.ఆర్.ఓ కు అభినందనలు తెలిపిన టీఎన్జీవోస్ నాయకులు



**హన్మకొండ, 24 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి (డి.ఆర్.ఓ) వై.వి. గణేష్ కి ఇటీవల ఐఏఎస్ హోదా లభించిన సందర్భంగా, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవోస్) హనుమకొండ జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ నాయకులు జిల్లా కలెక్టరేట్‌లోని డి.ఆర్.ఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నాయకులు మాట్లాడుతూ, అంకితభావంతో ప్రజాసేవలో నిబద్ధత చూపుతూ విధులు నిర్వహించిన ఫలితంగానే వై.వి. గణేష్ కి ఐఏఎస్ హోదా దక్కిందని పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులకు, ముఖ్యంగా రెవెన్యూ శాఖ అధికారులకు స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. భవిష్యత్తులో కూడా ఉన్నత హోదాలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నాయకులు రామునాయక్, లక్ష్మీ ప్రసాద్‌తో పాటు జిల్లా బాధ్యులు సలీం, సురేష్, ఉదయ్, రాజేష్ ఖన్నా, భగవాన్ రెడ్డి, నటరాజ్, ప్రణయ్, వెంకటస్వామి, రాజు, రామచంద్రయ్య, రమేష్, సిద్ధు, రాజీవ్ అశోక్, ప్రభాకర్, రీటర్, సాంబమూర్తి, కిరణ్, భరత్, శ్రీనివాస్, అలీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది.

# వనదేవతలను దర్శించుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ దంపతులు

**వరంగల్, జనవరి 24, 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం మేడారం సమ్మక్కసారలమ్మ వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక మహోత్సవంగా భావించే మేడారం మహాజాతరను పురస్కరించుకొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న సీపీ దంపతులకు ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం



పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేసి శాలువాలతో సత్కరించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకున్న సీపీ దంపతులు జాతర విజయవంతంగా, శాంతియుతంగా సాగాలని అమ్మవార్లను ప్రార్థించారు. ఈ సందర్భంగా రాబోయే మేడారం మహాజాతర నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా చర్యలు, బందోబస్తు ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ములుగు జిల్లా ఎస్పీ కేకన్‌తో పాటు ఇతర ఉన్నత పోలీస్ అధికారులతో చర్చించారు. భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, మహిళలు, పిల్లల భద్రత, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. భక్తుల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటామని సీపీ స్పష్టం చేశారు. సమన్వయంతో పనిచేస్తూ శాంతియుత వాతావరణంలో మేడారం మహాజాతరను విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు.

# పీఫ్ / ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ఇక 'సక్సెషన్ సర్టిఫికేట్' అవసరం లేదు..సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**(ఢిల్లీ జై భీమ్ న్యూస్)**

చనిపోయిన వ్యక్తి ప్రావిడెంట్ ఫండ్ (పీఫ్) లేదా ఇన్సూరెన్స్ డబ్బులు పొందేందుకు ఇకపై కుటుంబ సభ్యులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో సామాన్య ప్రజలకు భారీ ఊరట లభించింది. కేసు పేరు: యూనియన్ అఫ్ ఇండియా సుప్రీంకోర్టు ఏమి చెప్పింది? నామినీ ఉన్నప్పుడు ప్రభుత్వ శాఖలు లేదా బ్యాంకులు "సక్సెషన్ సర్టిఫికేట్ తెచ్చుకోండి" అని అడగకూడదు. నామినేషన్ ఉద్దేశమే కుటుంబానికి డబ్బు త్వరగా అందేలా చేయడం. అదే ఉద్దేశాన్ని నాశనం చేసేలా కోర్టు సర్టిఫికేట్లు అడగడం తప్పని కోర్టు స్పష్టం చేసింది. నామినీ హక్కులు వారసుల హక్కులు ప్రభుత్వం డబ్బును నామినీకి చెల్లిస్తుంది. కానీ, ఇతర చట్టబద్ధమైన వారసులు ఉంటే వారు నామినీ నుండి తమ వాటా కోసం సివిల్ కోర్టులో క్లెయిమ్ చేసుకోవచ్చు. డబ్బు చెల్లింపుకు నామినీ సరిపోతాడు, వాటాల నిర్ణయానికి వారసత్వ చట్టం వర్తిస్తుంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయాలి

**ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు**






**స్టేషన్ ఘనపూర్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

త్వరలో జరగనున్న రాష్ట్ర మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందంటే దానికి ప్రధాన కారణం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. స్టేషన్ ఘనపూర్‌ను మున్సిపాలిటీగా ప్రకటించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ప్రజలకు చెప్పుకోదగ్గ అభివృద్ధి ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను చర్చించుకుంటూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో ఉన్న 18 వార్డులలో 18 స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేసి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, అలాగే జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూపాలపల్లి అభివృద్ధికి బలమైన అడుగులు

**రూ.6 కోట్ల పనులకు శంకుస్థాపన లబ్ధిదారులకు**
**ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ**
**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**భూపాలపల్లి, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



భూపాలపల్లి జిల్లాలో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ కూడలిలో రూ.6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న కూడళ్ల అభివృద్ధి పనులు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణలతో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డీలేని రుణాలు, చేనేత కార్మికులకు రుణమాఫీ ఉత్తర్వులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, భూపాలపల్లికి నూతన రైల్వే లైన్, ఆధునిక రహదారులు, విద్యాసంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. జిల్లాలోని చారిత్రక నాపాక ఆలయం, కోటగుళ్ల (ఘన్‌పూర్) దేవాలయాలను ప్రసాద్ పథకంలో చేర్చి అభివృద్ధి చేసేందుకు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నామని వెల్లడించారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు ప్రస్తుతం డీపీఆర్ దశలో ఉందని తెలిపారు. అలాగే భూపాలపల్లిలో చిల్లీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తానన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని, భూపాలపల్లిలో రూ.50 కోట్లతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. 110 మంది నేతన్నలకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఎంపీ పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని 130 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రతి వార్డులో విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే మరో రూ.50 కోట్లు తీసుకువస్తారని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీదేవి, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం పాటుపడాలి





**యువ జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**
**వ్యవస్థల నిర్మాణంలో జర్నలిస్టుల ప్రాధాన్యత ఎంత కీలకం**
**వ్యక్తిగత దాడిని పెద్దగా పట్టించుకోబోము**
**ఆత్మవిశ్వాసంపై దెబ్బ కొడితే మాత్రం సహించేది లేదు**
**అసత్య ప్రచారాలకు అడ్డుకట్టలు వేయబడాలి**
**ప్రజాసేవ కోసం ప్రయాసపడే నాయకులపై బురద చల్లకండి**
**సుదీర్ఘ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎంతో జై భీమ్ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ప్రభుత్వ ఆస్తులను రక్షించడం కోసం ప్రజల తరఫున న్యాయపోరాటం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని డాక్టర్ బరిగెల శివ అన్నారు.శనివారం డిప్యూటీ సీఎం నిర్వహించిన పత్రిక సమావేశం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చర్చించినట్లు తెలిపారు.ప్రధానంగా రాజకీయ నాయకులపై అభియోగాలు విమర్శలు రావడం సహజమని దానికి భిన్నంగా వ్యక్తిగత భావాన్ని వ్యక్తిగత సామర్థ్యాన్ని వ్యక్తిగత గౌరవాన్ని దెబ్బతీయాలనుకోవడం తీరని నేరంగా భావించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.సమాజ రక్షణ కోసం పాటుపడే వ్యక్తులలో నిజాయితీ గలిగిన జర్నలిస్టులు కొరవడుతున్నారని డిప్యూటీ సీఎం తనకు గుర్తు చేసినట్లు తెలిపారు.యువకులైన జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే తప్ప సమాజాన్ని మేల్కొల్పలేమని సంభాషించినట్లు తెలిపారు.ఉప ముఖ్యమంత్రి అత్యంత పరిజ్ఞానవంతుడని రాజకీయ ఎత్తుపల్లాలను ఎన్నోసార్లు ఎదుర్కొని అనుభవించి ఉన్నత స్థాయిలో పరిణితి చెందినారని అందువల్లనే ఈరోజు డిప్యూటీ సీఎంగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు.కొంతమంది జర్నలిస్టుల వల్ల తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా జర్నలిజం పలుసన అవుతుందని అలా కాకుండా వ్యక్తిగతం కన్నా సమాజం గురించి ఆలోచించే జర్నలిస్టుల సంఖ్య పెంపొందించబడాలన్నారు.భట్టి విక్రమార్క లాంటి సమర్థవంతమైన నాయకులు ఉన్నందువలననే కాంగ్రెస్ పార్టీ శక్తివంతంగా ముందుకు సాగుతుందని తెలియజేశారు.ఇరువురు సంభాషణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవాలనే అంశం అత్యంత విలువైనదిగా ప్రధానమైన చర్చకు వచ్చినట్లు తెలిపారు.విమర్శలకు, వ్యక్తిగత ఆత్మగౌరవంపై జరిగిన దాడులకు చెక్కుచెదరని విశ్వాసంతో సమాధానం చెప్పిన భట్టి విక్రమార్కను తెలంగాణ ప్రజలు అత్యధిక స్థాయిలో అభిమానిస్తూ గౌరవిస్తున్నారన్నారు.



# ఆడపిల్లకు విద్యే దేశ భవిష్యత్తు

**మర్కాజీ పాఠశాలలో గర్ల్ చైల్డ్ డే**
**కేయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫసర్ తిప్పని రాధిక**

**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాధికా తిప్పని ఆధ్వర్యంలో, ఒరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ప్రతినిధి శ్యామ్ గారు, వన్య విజ్ఞాన సమితి చైర్మన్ నరేష్, నాగేశ్వర్ ఆత్మీయ సహకారంతో మార్కాజీ ఉన్నత పాఠశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆడపిల్లల హక్కులు, గౌరవం, సమానత్వం, విద్యా ప్రాముఖ్యతపై చైతన్యం కలిగించే లక్ష్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆడపిల్లలు కుటుంబానికే కాకుండా దేశాభివృద్ధికి పునాది అని తెలిపారు. సమాజంలో ఇంకా కనిపిస్తున్న లింగ వివక్షను నిర్మూలించాలంటే బాలికల విద్య, ఆరోగ్యం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. “ఆడపిల్ల దేశానికి గర్వకారణం”, “ఆడపిల్లను పుట్టనిద్దాం బతకనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం” అనే నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. డాక్టర్ రాధికా తిప్పని మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజహిత కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, మానవ విలువలు పెంపొందుతాయని చెప్పారు. బాలికలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఒరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ ప్రతినిధి శ్యామ్ గారు, వన్య విజ్ఞాన సమితి చైర్మన్ నరేష్ మాట్లాడుతూ, బాలికల చదువు దేశానికి, ప్రపంచానికి వెలుగు వంటిదని, విద్యతోనే ఆడపిల్ల స్వయం ఆధారితంగా ఎదగగలదని తెలిపారు. “ఎంపవర్ ద గర్ల్ ట్రాన్స్ఫామ్ ద వరల్డ్”, “స్ట్రాంగ్ గర్ల్ స్ట్రాంగ్ ఫ్యూచర్” అనే నినాదాలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపారు. ఈరోజు ఆడపిల్లకు అవకాశాలు కల్పిస్తేనే రేపటి సమాజానికి బలమైన పునాది ఏర్పడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చురుకుగా పాల్గొని వివిధ అవగాహన కార్యక్రమాలు, నినాదాలు, సందేశాలతో వేడుకలను విజయవంతం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు గారు మాట్లాడుతూ, బాలికల అభివృద్ధి లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు, విద్యార్థినీ విద్యార్థులు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని మరింత అర్థవంతంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రధానోపాధ్యాయులు రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థుల్లో ఆడపిల్లల పట్ల గౌరవ భావన, లింగ సమానత్వంపై అవగాహన మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, బాలికల విద్య, హక్కుల పరిరక్షణకు బలమైన సందేశాన్ని సమాజానికి పంపిందని వారు పేర్కొన్నారు.

## అండర్17 బాలుర సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో వరంగల్ జిల్లా రెండో స్థానం

**వరంగల్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

నిజామాబాద్ జిల్లాలో 21, 22, 23 జనవరి 2026 తేదీల్లో నిర్వహించిన అండర్17 ఇయర్స్ బాలుర సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి సెలక్షన్ కం టోర్నమెంట్ లో వరంగల్ జిల్లా జట్టు రెండో స్థానం సాధించి ప్రశంసలు అందుకుంది. ఈ పోటీల్లో ప్రతిభావంతంగా ఆడిన వరంగల్ జిల్లా క్రీడాకారులను వరంగల్ జిల్లా డీఈఓ బి. రంగయ్య నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారుల కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత నైపుణ్యాన్ని ప్రదర్శించి జాతీయ స్థాయిలో కూడా తమ ప్రతిభను చాటాలని సూచించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఏఎంఓ సృజన్ తేజ, డీసీఐబీ సెక్రటరీ కృష్ణమూర్తి, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేందర్, పీఈటీ ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వర్లు, సెక్రటరీ జె. రఘువీర్, వరంగల్ జిల్లా ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. సారంగపాణి, సాఫ్ట్‌బాల్ సెక్రటరీ పి. అశోక్ బాబు, సీనియర్ పీడీ జే. బాబు, ముఖర్జీ, వి. స్వప్న, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. వరంగల్ జిల్లా క్రీడాకారుల ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని విజయాలకు నాంది కావాలని కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

# విజయగాథలకు వేదికగా కె.యు మహిళా ఇంజనీరింగ్ బీటెక్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్వ విద్యార్థుల (అలుమిని) సమావేశాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రమ్ మాట్లాడుతూ, మహిళా ఇంజనీరింగ్ కళాశాల స్థాపన దశలో తాను ఒక కీలక పాత్రధారుడిగా ఉండటం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులకు శుభవార్తను ప్రకటిస్తూ, ప్రస్తుతం సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో కొనసాగుతున్న ఈ కళాశాల త్వరలో రెగ్యులర్ కోర్సుగా మారనున్నట్లు వెల్లడించారు. తద్వారా ప్రతి విద్యార్థినికి హాస్టల్ వసతి కల్పించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. కళాశాల నుండి అత్యధిక ప్లేస్‌మెంట్లు సాధిస్తున్న విద్యార్థినీలను అభినందిస్తూ, ఇందుకు కారణమైన అధ్యాపకుల కృషి మరువలేనిదని పేర్కొన్నారు. మరో ప్రత్యేక ఆహ్వానిత ప్రొఫెసర్ ఇస్తారు మాట్లాడుతూ, ఆలుమ్ని సమావేశాలు గతం, వర్తమానం, భవిష్యత్తును అనుసంధానించే వేదికలని పేర్కొన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం తిరిగే స్థాయిలో కాకుండా, ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, పరిశోధన రంగాలు, పరిశ్రమలు, వ్యాపార విభాగాల్లో కళాశాల పూర్వ విద్యార్థులు సాధిస్తున్న విజయాలు కళాశాలకు గర్వకారణమని తెలిపారు. పూర్వ విద్యార్థుల విజయాలకు అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల క్రమశిక్షణ ప్రధాన కారణాలని పేర్కొన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్లు డా. అర్చన, వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థినీలు క్రమశిక్షణతో అకాడమిక్ కార్యక్రమాల్లో పాల్గొని ముందుకు సాగితే విజయం తప్పక సాధ్యమని అన్నారు. ఒకప్పుడు విద్యార్థులుగా ఉన్న పూర్వ విద్యార్థులు నేడు బాధ్యతాయుతమైన ఇంజనీర్లుగా, సమాజానికి సేవలందించే స్థాయికి చేరుకోవడం తమకు లభించిన గొప్ప సంతృప్తి అని తెలిపారు. ఇలాంటి ఆలుమ్ని సమావేశాలు కళాశాలపూర్వ విద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకురాలు పి.వి. వైష్ణవి కన్వీనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ ఆలుమ్ని మీట్ ద్వారా పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థుల మధ్య సత్సంబంధాలు మరింత బలపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ విద్యా కాలంలోని అనుభవాలను గుర్తు చేసుకుంటూ, కళాశాల వాతావరణం తమ వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడిందని తెలిపారు. ప్రస్తుత విద్యార్థులు కష్టపడి చదివి నైపుణ్యాలను పెంపొందించి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మొదటి నుండి సహకరించిన స్టూడెంట్ కోఆర్డినేటర్లు అమృత్వర్షిణి, హర్షిత, సృజన, ఉదయశ్రీ, అక్షిత, శ్రీజలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్. వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ వీరు నాయక్, యాదగిరి, సుమన్, సంజయ్, తాజోద్దీన్, సాయి ప్రసాద్, చాగంటి శ్రీనివాస్, సిహెచ్ మధు, లావణ్య చైతన్య, రాజేశ్వర్, తిరుమల్ సింగ్, రాజమణి, ప్రమీల, మమత, కవిత, కల, కోమలతో పాటు అకాడమిక్ కోఆర్డినేటర్ డా. అర్చన, వేణుగోపాల్ రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ బొల్లం కిరణ్, వాణిశ్రీ, దీప్తి, స్వప్న, శ్రీజ, రచన, సాహితీ సిద్దోజు, యశస్విని, అనూష, మమత, వాణి, డా. జ్యోత్స్న, వెంకటేష్ తూర్పటి, సురేందర్, జి. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగ సంస్కరణలు దేశానికి ప్రమాదకరం





**శాస్త్రీయప్రజాస్వామ్య విద్య కోసం సమాజమంతా సంఘటితం కావాలి**
**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలో హెచ్.సి.యు. ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ**

**ఖమ్మం, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యారంగాన్ని ప్రజాస్వామ్య, శాస్త్రీయ దృక్పథం నుంచి దూరం చేస్తూ, పూర్తిగా వ్యాపార లావాదేవీలకు కేంద్రంగా మార్చే ప్రమాదకర సంస్కరణలను అమలు చేస్తున్నాయని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ తీవ్రంగా విమర్శించారు. దేశంలో సమానత్వ సమాజం సాధించాలంటే శాస్త్రీయ, ప్రజాస్వామ్య విద్య తప్పనిసరి అని, దీనికోసం విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, సమాజంలోని అన్ని వర్గాలు సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలలో భాగంగా నిర్వహించిన రెండవ రోజు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహాసభ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. బిగిపిడికి జెండాను రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రతినిధులు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు, ప్రముఖ విద్యావేత్త ఐ.వి. రమణారావు తొలి పలుకులు పలుకుతూ, సమాజ మార్పులో విద్యార్థులు కీలక పాత్ర పోషించారని, ప్రపంచవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చరిత్రను మార్చిన సందర్భాలను గుర్తు చేశారు. మహాసభలను ప్రారంభిస్తూ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పథకబద్ధంగా సామాజిక శాస్త్రాలను పక్కనబెట్టి, మార్కెట్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అనుకూలంగా మార్చుతున్నాయని విమర్శించారు. దీని ఫలితంగా ఆర్థికంగా బలహీనమైన పేద కుటుంబాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆర్థిక విధానాల వల్లే పేదరికం, నిరుద్యోగం, సామాజికఆర్థిక అసమానతలు, అణచివేతలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తోందని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు, ఎంపీల కాంట్రాక్ట్ కమిషన్లు, కార్పొరేట్ బహుళజాతి కంపెనీల లాభాల కోసమే స్కిల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేడు మాట తప్పుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానం2020 వల్ల దేశ లౌకిక వ్యవస్థ, భిన్నత్వంలో ఏకత్వ స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువలు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని పేర్కొన్నారు. విద్యారంగంలో కాషాయీకరణను వేగంగా తీసుకువచ్చి ప్రశ్నించలేని మెదళ్లను తయారు చేయాలనే కుట్ర జరుగుతోందని, ఇది భారత రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధమని తీవ్రంగా ఖండించారు. నేటి విద్యార్థులు ప్రగతిశీల భావజాలాన్ని అలవర్చుకొని, కుల, మతోన్మాద, దోపిడి భావజాల వ్యాప్తిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. టి.పి.టి.ఎఫ్. రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి. మనోహర్ రాజ్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన నియంత్రణలోకి తీసుకొని ప్రజల హక్కులను, ప్రశ్నించే గొంతులను అణచివేస్తోందని, దీని వల్ల దేశ ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. ఈ మహాసభలో వివిధ వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావ సందేశాలు అందించారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, ఎం. నరేందర్, ఎస్. రాకేష్, సహాయ కార్యదర్శులు ఎం. సాయి, కర్క గణేష్, జి. సురేష్, వి. వెంకటేష్, రాష్ట్ర నాయకులు హలో అలువాల నరేష్, ఎల్. అనిల్, అంగిడి కుమార్, మునిగేల శివప్రసాద్, బి. అజయ్, అషూర్, వి. కావ్య, పి. అనూష, గుమ్మడి చైతన్య, దీక్షిత, సీతారాం, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు. మహాసభలో అరుణోదయ కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, సంస్కృతిక కార్యక్రమాలు ప్రతినిధులను విశేషంగా ఉత్తేజపరిచాయి.

# కాకతీయ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల జాతీయ సదస్సు

**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మార్చి 24, 25 తేదీల్లో రెండు రోజుల జాతీయ సదస్సును "అడ్వాన్సెస్ ఇన్ లైఫ్ సైన్సెస్: ప్రెసెంట్ అండ్ ఫ్యూచర్ (అడ్వాన్సస్ ఇన్ లైఫ్ సైన్సెస్: ప్రెసెంట్ అండ్ ఫ్యూచర్)" అనే అంశంపై నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్ ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం సాయంత్రం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సమక్షంలో విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ఈ జాతీయ సదస్సులో పాల్గొనదలచిన అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు నియమిత నమోదు రుసుము చెల్లించి తమ పేర్లను మార్చి 22వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. సదస్సుకు సంబంధించిన మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ ఒఒఒ.ఝుఞఅఋ.ఖఎ.అఅ లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జంతు శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఈసం



నారాయణతో పాటు సదస్సు కన్వీనర్ ఆచార్య జి. షమిత పాల్గొన్నట్లు తెలిపారు.

# వర్ధన్నపేట పురపాలక సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం

**పార్టీ ఘన విజయం కోసం సమన్వయంతో పనిచేయాలి**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**




**వర్ధన్నపేట, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పురపాలక సంఘం ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సన్నాహక సమావేశాన్ని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రాబోయే పురపాలక ఎన్నికల్లో పార్టీని ఘన విజయం దిశగా నడిపేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని సూచించారు. ఎన్నికల సన్నాహకాల్లో ఎలాంటి అలసత్వానికి తావులేకుండా, ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు సాగాలని, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎం జంక్షన్ వద్ద ప్రయాణికులకు ఇబ్బందులు

**హిజ్రాల డబ్బుల డిమాండ్‌తో ట్రాఫిక్‌కు అంతరాయం**
**శాశ్వత చర్యలు తీసుకోవాలంటూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**వరంగల్, జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే ఎంజీఎం సిగ్నల్ జంక్షన్ వద్ద గురువారం ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటన చోటుచేసుకుంది. సిగ్నల్ వద్ద వాహనాలు ఆగిన సమయంలో ఇద్దరు హిజ్రాలు రోడ్డుపైకి వచ్చి వాహనదారులు, ప్రయాణికుల వద్ద డబ్బులు కోరుతూ హడావుడి చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగినట్లు సమాచారం. ఈ క్రమంలో కొందరు వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసేలా రబ్బర్ పాము బొమ్మను చూపించడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ఘటనతో జంక్షన్ వద్ద కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో పాటు ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు తీవ్ర భయంతో అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి, హిజ్రాలను మందలించి రోడ్డుపై నుంచి తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను సాఫీగా పునరుద్ధరించి వాహనాల రాకపోకలను సాధారణ స్థితికి తీసుకువచ్చారు. అయితే, ఇలాంటి ఘటనలు ఎంజీఎం జంక్షన్‌తో పాటు ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా తరచూ జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమైన సిగ్నల్ జంక్షన్‌ల వద్ద ఈ విధమైన సంఘటనల వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని, మహిళలు, వృద్ధులు, పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై స్థానిక ట్రాఫిక్ పోలీసులకే పరిమితం కాకుండా, పోలీస్ ఉన్నతాధికారులు, నగర కమిషనర్, ట్రాఫిక్ డీసీపీ స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. రద్దీ ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరుతూ ఫిర్యాదులు అందజేయాలని వారు తెలిపారు.

# మేడారం జాతర విధుల్లో పోలీసులకు 50 వేల మాస్కులు అందజేత

**వరంగల్, 24 జనవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**



వచ్చే వారంలో ప్రారంభం కానున్న మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర సందర్భంగా విధులు నిర్వహించేందుకు తరలివెళ్లే పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని సిసిఎస్ వరంగల్ పోలీసుల ఆధ్వర్యంలో 50 వేల మాస్కులను అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల విభాగం సహకారంతో సేకరించిన ఈ మాస్కులను వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్‌కు సిసిఎస్ పోలీసులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ముఖ్యంగా రోడ్డు మార్గాల్లో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది తప్పనిసరిగా మాస్కులు ధరించేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. జాతర సమయంలో భారీగా ప్రజలు తరలివచ్చే నేపథ్యంలో ఆరోగ్య పరిరక్షణకు ఈ చర్యలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు బాలస్వామి, ప్రభాకర్ రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్ర డ్రగ్స్ ఔషధ గిడ్డంగుల ఇంచార్జి డా. భాస్కర్ రావు, ఏసీపీలు సదయ్య, జాన్ నర్సింహులు, సురేంద్ర, ప్రశాంత్ రెడ్డి, సత్యనారాయణతో పాటు సిసిఎస్, పర్వతగిరి ఇన్‌స్పెక్టర్లు రాఘవేందర్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్‌కు విశిష్ట గౌరవం

**ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి రాష్ట్ర స్థాయి అవార్డు**

**వరంగల్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వేడుకల్లో వరంగల్ జిల్లాకు మరో ప్రతిష్టాత్మక గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, సమర్థవంతమైన శిక్షణ, సామర్థ్యాభివృద్ధి చర్యల ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యారు. నేడు (జనవరి 25) హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ అవార్డును కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వీకరించనున్నారు. ఈ పురస్కారం వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, పారదర్శకతతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన కృషికి గుర్తింపుగా నిలుస్తోంది. కలెక్టర్ డాక్టర్ సత్య శారద దిశా నిర్దేశంలో ఎన్నికల ప్రక్రియలో కీలక పాత్ర పోషించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు ముందస్తుగా మరియు నిరంతరంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలు, విధివిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించడం, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టారు. అలాగే, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని పెంపొందించడంలో వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. ముఖ్యంగా యువ ఓటర్లు, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారికి అవగాహన కల్పించే కార్యక్రమాలు ఈ అవార్డుకు ప్రధాన కారణంగా నిలిచాయి. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "ఈ అవార్డు జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమిష్టి కృషికి దక్కిన గౌరవం. ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ గుర్తింపు సాధ్యమైంది" అని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారికి ఆమె అభినందనలు తెలియజేశారు. ఈ రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థతను, నిబద్ధతను, ప్రజాస్వామ్య బలోపేతానికి చేసిన కృషిని ప్రతిబింబిస్తోందని అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసంతో సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే సామర్థ్యం వరంగల్ జిల్లాకు ఉందని ఈ పురస్కారం మరోసారి నిరూపించిందని వారు తెలిపారు.



# ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం విజయవంతంగా ముగింపు





**హన్మకొండ, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మేరా యువ భారత్ వరంగల్, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల అంతర్రాష్ట్ర యువజన సమ్మేళనం ఈ నెల 20 నుంచి 24 వరకు హనుమకొండ బాలసముద్రంలోని యూత్ హాస్టల్‌లో ఘనంగా, విజయవంతంగా ముగిసింది. ఈ సమ్మేళనం ముగింపు సమావేశానికి వరంగల్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 37 మంది యువతీ-యువకులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం, చారిత్రక ప్రదేశాల సందర్శన ద్వారా వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే ఇతర రాష్ట్రాల యువత తమ సంస్కృతిసంప్రదాయాలను స్థానిక యువతకు పరిచయం చేయడం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడం ఈ సమ్మేళనం ప్రధాన లక్ష్యాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, విభిన్న మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో యువత దేశభక్తి భావంతో ముందుకు సాగుతూ జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యువత నైపుణ్యాభివృద్ధితో పాటు నైతిక విలువలను అలవర్చుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా సేవా రంగాల వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. విద్యా, వైద్య రంగాల్లో యువత మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జన శిక్షణ సంస్థాన్ జిల్లా డైరెక్టర్ ఖాజా మసియోద్దీన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల యువతను సామాజిక రుగ్మతలపై చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మొబైల్ అడిక్షన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. కార్యక్రమం ముగింపులో కర్ణాటక రాష్ట్రం నుండి పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ వరంగల్ ఉప సంచాలకులు చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపేల్లి మధు, సూపరింటెండెంట్ దేవి లాల్, ఖమ్మం సూపరింటెండెంట్ భాను, వాలంటీర్లు వెల్దండ సురేష్, కర్ణాటక రాష్ట్ర యువజన ప్రతినిధులు, స్థానిక యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన సభలో గ్రామ ప్రజలతో కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ తీర్మానాలు చేసి, ఆ తీర్మాన పత్రాలను వరంగల్ (హనుమకొండ జిల్లా) కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఇంచార్జిలు,పిసిసీ ప్రధాన కార్యదర్శులు దుదిల్ల శీనుబాబు మోత్కూరి ధర్మారావు అందజేశారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కుట్రపూర్వకంగా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నంలో భాగంగా పేరు మార్పు చేపట్టిందని ఆరోపించారు. ఇది గ్రామీణ కూలీల ఉపాధి హక్కును హరించే చర్య అని విమర్శించారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం సిగ్గుచేటు చర్య అని తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ కూలీలకు పూర్తిస్థాయి పని దినాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, వెంటనే పథకం పేరు మార్పు నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని పేదలు, గ్రామీణ కూలీల జీవనాధారంగా నిలిచిన చట్టమని అన్నారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ చట్టాన్ని బలహీనపరిచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు వంటి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. గాంధీజీ పేరుతో రూపొందిన ఈ చట్టం గ్రామీణ భారతానికి భరోసా కల్పించిందని, ఆ పేరును తొలగించే ప్రయత్నం ప్రజల హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 100 రోజులకు పైగా పని దినాలు కల్పించాల్సిన అవసరం ఉందని, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను కుదించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించి, మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఎన్ఎస్‌యుఐ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....



# మడిపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**లబ్ధిదారులకు చీరలు అందజేసిన ప్రజాప్రతినిధులు**



**హసన్ పర్తి, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

మడిపల్లి గ్రామంలో మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను శనివారం గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరేలా గ్రామస్థాయిలో పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాందారి ప్రదీప్ కుమార్, వార్డు నంబర్ సభ్యుడు ముంజ సంతోష్ పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. అలాగే కావేరి విఓ అధ్యక్షురాలు ముంజ అనిత, విఓఏ బుర్ర శ్రీదేవి, విఓ సభ్యులు రాజమణి, బుర్ర సరిత, కవిత కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరల పంపిణీని పర్యవేక్షించారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, విఓ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని గ్రామస్తులు ప్రశంసించారు.

# రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎర్రబెల్లి దయాకర్ రావు, మాలోత్ కవిత



**హైద్రాబాద్, 24 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

రాజ్యసభ సభ్యులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్‌లో మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వద్దిరాజు రవిచంద్ర ప్రజాసేవ, రాజకీయ అనుభవం, సభా నిర్వహణలోని నైపుణ్యాన్ని ప్రశంసిస్తూ, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. అలాగే ఆయన ఆయురారోగ్యాలతో, విజయవంతమైన రాజకీయ జీవితం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పోలేపల్లి శివశంకర్ రెడ్డి

**అధికారికంగా ప్రకటించిన ఎమ్మెల్యే నాగరాజు**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నర్సింహులగూడెం గ్రామ సర్పంచ్ పోలేపల్లి శివశంకర్ రెడ్డిని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధికారికంగా శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల బలోపేతం, సర్పంచుల సమస్యలను సమిష్టిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సర్పంచుల ఫోరం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలేపల్లి శివశంకర్ రెడ్డి నాయకత్వంలో ఐనవోలు మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ పాలనలో సర్పంచుల పాత్ర అత్యంత ముఖ్యమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.




# జాన్ అబ్రహాంకు నటన వచ్చేది కాదు: రిమీ సేన్





**జాన్ అబ్రహాం కెరీర్ ఎదుగుదలపై రిమీ సేన్ ఆసక్తికర వ్యాఖ్యలు**
**తొలుత ఆయన మోడల్ మాత్రమేనని వెల్లడి**
**తెలివిగా పాత్రలను ఎంచుకోవడమే ఆయన విజయానికి కారణమని వ్యాఖ్య**

2000వ దశకంలో 'ధూమ్', 'హంగామా', 'ఫిర్ హేరా ఫేరీ' వంటి సూపర్ హిట్ సినిమాలతో బాలీవుడ్ యువతను ఆకట్టుకున్న నటి రిమీ సేన్ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉండి దుబాయ్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడిన ఆమె, తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని తన సినీ ప్రయాణంతో పాటు పలువురు స్టార్‌ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బాలీవుడ్ హీరో జాన్ అబ్రహాం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కెరీర్ ప్రారంభ దశలో జాన్ అబ్రహాం ఒక మోడల్ మాత్రమేనని, అప్పట్లో అతనికి నటన పెద్దగా రాదని రిమీ సేన్ స్పష్టంగా చెప్పారు. అయితే తన బలహీనతలను అర్థం చేసుకుని, తెలివిగా పాత్రలను ఎంచుకోవడమే జాన్ అబ్రహాం విజయానికి కారణమని ఆమె అభిప్రాయపడ్డారు. తన నటనపై విమర్శలు వచ్చినా వాటికి స్పందించకుండా, తన బాడీ, లుక్స్ హైలైట్ అయ్యే యాక్షన్ సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చాడని, ఇది అతను అనుసరించిన స్ట్రాటజీ అని వివరించారు. ఒకసారి క్రేజ్ వచ్చాక కెమెరా ముందు అనుభవంతో మెల్లమెల్లగా నటన కూడా మెరుగుపర్చుకున్నాడని, ఆ తర్వాత నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా చేయగలిగాడని రిమీ సేన్ తెలిపారు. ప్రస్తుతం జాన్ అబ్రహాం కేవలం నటుడిగానే కాకుండా మంచి బిజినెస్‌మ్యాన్‌గా కూడా ఎదిగాడని, ప్రొడక్షన్ రంగంలోకి వచ్చి కంటెంట్‌కు విలువ ఉన్న సినిమాలను నిర్మిస్తూ విజయాలు సాధిస్తున్నాడని ప్రశంసించారు. 2004లో సంజయ్ గాధ్వి దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన 'ధూమ్' సినిమా అప్పట్లో బాలీవుడ్‌ను ఊపేసిందని, అదే యాక్షన్ ఫ్రాంచైజీకి బీజం వేసిందని రిమీ సేన్ గుర్తు చేసుకున్నారు. ఆ సినిమాలో అభిషేక్ బచ్చన్ భార్య పాత్రలో రిమీ సేన్ నటించగా, జాన్ అబ్రహాం నెగెటివ్ రోల్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక జాన్ అబ్రహాం తాజా ప్రాజెక్టుల విషయానికి వస్తే, చివరిగా 'టెహ్రాన్' అనే స్పై యాక్షన్ థ్రిల్లర్‌తో నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ప్రస్తుతం అరుణ్ గోపాలన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'తారిఖ్' సినిమాలో నటిస్తున్నాడు. మరోవైపు, రిమీ సేన్ తెలుగులో కూడా తన గ్లామర్‌తో అభిమానులను సంపాదించారు. మెగాస్టార్ చిరంజీవికి జోడీగా 'అందరివాడు' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు.